ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 01.10.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరుగుతోంది.

2. ఈనెల 4వ తేదీన కరీంనగర్ లో మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరవనున్నారని హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

3. పలువురి ప్రాణాలను కాపాడిన ఫ్లై దుబాయ్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యసాహసాలను రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు.

4. రాష్ట్రంలో వచ్చే నాలుగు రోజులు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

--------------------------

**కేబినెట్**

హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. మంత్రివర్గ సభ్యులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

డెస్క్

-----------------------------

**బండి సంజయ్**

ఈనెల 4వ తేదీన కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరవుతున్నారని ఆ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ...

**బైట్ – బండి సంజయ్**

**పీటీసీ – కరీంనగర్**

--------------------------------

**గవర్నర్ శివ ప్రతాప్**

ఫ్లై దుబాయ్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యసాహసాలను రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రశంసించారు. "యూ ఆర్ ఏ ట్రూ హీరో, నిన్ను చూసి దేశం, ప్రపంచం గర్విస్తుంది" అని అన్నారు. దుబాయ్–టెల్ అవీవ్ విమాన ఘటనలో తీవ్రంగా గాయపడినప్పటికీ, ప్రయాణికుల ప్రాణాలు కాపాడేందుకు కెప్టెన్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, కర్తవ్యనిష్ఠ అసమానమని గవర్నర్ పేర్కొన్నారు. ఆయన సాహసం వల్లే మరింత పెద్ద విషాదం తప్పిందని తెలిపారు. కెప్టెన్ మచ్చర్ త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని గవర్నర్ ఆకాంక్షించారు.

**డెస్క్**

-----------------------------------

**ముఖ్యమంత్రి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లైదుబాయ్ పైలట్ స్మిత్ మచ్చర్ ధైర్యాన్ని, ప్రయాణీకుల భద్రత పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రశంసించారు. క్లిష్ట పరిస్థితులలో స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, పోరాట స్ఫూర్తిని అందరూ గుర్తుంచుకుంటారని, అభినందిస్తారని ఆయన అన్నారు. స్మిత్ త్వరగా, పూర్తిగా కోలుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

**డెస్క్**

----------------------------

**అడ్లూరి**

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మంది వృద్ధులకు నెలకు 2వేల 016 రూపాయలు అందుతోందని తెలిపారు. 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేస్తామని, ప్రతి జిల్లాలో వృద్ధుల కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు.

**డెస్క్**

-----------------------------------

**పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు గత 34 నెలల్లో 205 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ రోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తరుణి హాట్‌లో డివిజన్ ఈఆర్‌ఓ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు.

**పీటీసీ - ఖమ్మం**

-------------------------------

**కిషన్ రెడ్డి**

రాముడు పేరు, శివుడు పేరన్న వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజాన్ని కించపరిచారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, ఈ బాధ్యతారాహిత్య వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 2023లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా, రాహుల్ గాంధీ మెప్పు కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.

డెస్క్

----------------------------

**యూపీఎస్సీ**

యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాలు న్యూఢిల్లీ భారత్ మండపంలో "మంథన్" పేరుతో ప్రారంభమయ్యాయి. రెండు రోజుల ఈ ఉత్సవాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, పదవి కోసం కాకుండా ప్రజాసేవే లక్ష్యంగా ఉన్న యువతను ప్రభుత్వ సర్వీసుల్లోకి తీసుకురావాలని అన్నారు. ఇదే కార్యక్రమంలో హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, యూపీఎస్సీ సహకారంతో రూపొందించిన "హండ్రెడ్ ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్ దట్ షేప్డ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్స్" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

డెస్క్

-------------------------------

**పీఎం కుసుమ్ -ఏ**

పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ మరో కీలక మైలురాయిని సాధించింది. పీఎం కుసుమ్ -ఏ పథకం కింద 18 సర్కిళ్లలో 100 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విజయమని విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. సౌర విద్యుత్‌కు ప్రాధాన్యతనిస్తూ, పునరుత్పాదక విద్యుత్ దిశగా టీజీ ఎన్పీడీసీఎల్ చేపడుతున్న చర్యలకు ఈ మైలురాయి నిదర్శనమని సీఎండీ పేర్కొన్నారు. రైతుల భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తితో పాటు రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించడమే పీఎం కుసుమ్ -ఏ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

డెస్క్

------------------------------------

**ఎమ్మెల్యే మురళీ నాయక్**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ప్రభుత్వం అందించిన సహాయక పరికరాలు, వాహనాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ పంపిణీ చేశారు. సుమారు ఎనిమిది లక్షల రూపాయల విలువైన ట్రైసైకిళ్లు, ట్రై గూడ్స్ ఆటోలు, అంధులకు ల్యాప్‌టాప్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

**బైట్ - ఎమ్మెల్యే మురళీ నాయక్**

**పీటీసీ – మహబూబాబాద్**

-------------------------------------

**వయోవృద్ధుల దినోత్సవం**

వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాల ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

**బైట్ - లక్ష్మీరాజం**

**పీటీసీ - సిరిసిల్ల**

----------------------------

**వయోవృద్ధుల దినోత్సవం**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమాలు పలు జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, వారికి గౌరవప్రదమైన జీవనం అందించేందుకు సమిష్టి కృషి అవసరమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.

తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించి, వృద్ధాప్యంలో వారికి అండగా నిలవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని మంచిర్యాల అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి డి. రామమోహన్ రెడ్డి అన్నారు. లక్సెట్టిపేట కోర్టు ఆవరణలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు.

వృద్ధాప్య వయసులోనితమ తల్లిదండ్రుల ఆలనా,పాలన సంరక్షణకు ప్రతిఒక్కరూ నైతిక బాధ్యతవహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.

మనకు జీవితాన్ని, విలువలను నేర్పిన పెద్దల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారిని కంటికి రెప్పలా చూసుకోవాలని నిజామాబాద్ DLSA సెక్రెటరీ నీలిమ అన్నారు.

వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈరోజు జరిగిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకల్లో అన్నారు.

**పీటీసీలు – నాగర కర్నూల్, మంచిర్యాల, వనపర్తి, నిజామాబాద్, జనగామ**

---------------------------------

**జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం**

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

**పీటీసీ - సిరిసిల్ల**

--------------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో వచ్చే నాలుగు రోజులు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అక్టోబర్ 5, 6 తేదీల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పసుపురంగు హెచ్చరిక జారీ చేసింది. హైదరాబాద్‌లో రాగల 24 గంటల్లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 34, 23 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది.

**పీఎస్**

--------------------------

**ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ లోని జనకాపూర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన "తొలిముద్ద" కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ హరిత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్ హాజరయ్యారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని స్వరూపరాణి అధ్యక్షతన పోషణ మాసంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.

**పీటీసీ – ఆసిఫాబాద్**

--------------------------------